

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 15 నవంబర్ 2025 | 8 పేజీలు

నిరుద్యోగ యువతకు సివిల్ సర్వీసెస్ శిక్షణ

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత కోసం ఉచిత యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నదని జిల్లా షె.కు సంక్షేమ, సాధికారిక అధికారి దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కోసం విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాలలో ఏర్పాటు చేయబడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ నందు శిక్షణా తరగతులు నిర్వహించబడును. ఈ శిక్షణ కాలం 10.12.2025 నుండి 10.4.2026 వరకు ఉంటుందని, ఈ శిక్షణ కేంద్రాలు గురుకులాల ప్రాతిపదికన నడుపబడును. ఈ శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కూడా కల్పించబడును. ఈ కార్యక్రమానికి మొత్తం 340 మంది అభ్యర్థులు ఎంపిక చేయబడతారు విధానము స్క్రీనింగ్ పరీక్ష ద్వారా మెరిట్ ఆధారంగా జరుగుతుందని తెలిపారు. మొత్తం సీట్లలో 33శాతం మహిళలకు కేటాయించడమైనది. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొనే అర్హులైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన నిరుద్యోగ యువత 2025, నవంబర్ 16వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకొనవచ్చు. దరఖా స్తులు, పూర్తి వివరాల కోసం అభ్యర్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎపిఎస్ టియుడివై.సర్కిల్.ఏపీసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్సైట్‌ను సందర్శించవలసినదిగా ఆ ప్రకటనలో తెలియజేశారు.

అతిథులొచ్చారు!

- లింగాలకు వచ్చిన సైబీరియా విదేశీ పక్షులు

మండలంలోని ఎగువ లింగాల చెరువు ఈ మధ్యకొత్త శోభను సంతరించుకుంది. శీతాకాలం మొదడతంతోనే రష్యాలోని సైబీరియా ప్రాంతం నుంచి వేల కిలోమీటర్ల ప్రయాణం చేసి వచ్చిన పెయింటెడ్ స్టార్క్ పక్షులు లింగాల చెరువులో సందడి చేస్తూ అందరినీ అమితంగా ఆకట్టుకుంటున్నాయి. రంగురంగుల రెక్కలు, పొడవాటి ముక్కు, ఆహ్లాదకరమైన రూపంతో వీటిని చూసే వారికి కళ్ళు చెదిరే అందంతో ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. అందుకే శాస్త్రవేత్తలు వీటికి పెయింటెడ్ స్టార్క్స్ అనే పేరును పెట్టారు. తెలుగులో "ఎర్రముక్కు కొంగ"గా పిలిచే ఈ పక్షులు అంతరించిపోతున్న కొంగ జాతుల్లో అత్యంత పెద్దవిగా గుర్తించబడ్డాయి. సాధారణంగా ఏటా సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలోని వీరాపురం, వెంకటాపురం గ్రామాలకు వలస వచ్చేవి. ఈసారి మాత్రం లింగాల చెరువులో నీటి లభ్యత పెరగడంతో, ఇక్కడి సహజ వాతావరణం అనుకూలంగా ఉండడంతో, పెద్ద ఎత్తున ఈ అరుదైన అతిథుల రాక కనిపించింది.

- విశాలాంధ్ర-లింగాల

..మిగతా 2లో

ఎంపీపీ లక్ష్మీనరసమ్మపై

ఆవిశ్వాస తీర్మానం

- పదవి నుండి వైదొలగాలన్న ఎంపీటీసీలు

విశాలాంధ్ర-బి.కొత్తకోట: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ లక్ష్మీనర సింహపై అవిశ్వాసాతీర్మానం ప్రవేశపెట్టారు. మదనపల్లి సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి ఆధ్వ ర్యంలో సభ్యులంతా ఎంపీపీకి వ్యతిరేకంగా ఓటు వేశారు మండలంలో 11మంది ఎంఎ టీసీలకు ఉండగా ఇందులో 10మంది సభ్యు లు సభ్యులు ఎంపీపీకి వ్యతిరేకంగా ఓటు వేసి ఆవిశ్వాసం తీర్మానంలో నెగ్గారు ఈ ఓటింగ్ కుఎంపీపీ లక్ష్మీనరసింహ గైర్హాజం య్యారు. పదిమంది ఎంపీటీసీలు అవిశ్వాసా నికి అనుకూలంగా ఓటు వేయడంతో ఎంపీపీ పదవినుండి లక్ష్మీనరసింహ

..మిగతా 2లో

పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పులపై..

సాంకేతిక పర్యవేక్షణ అవసరం

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఉద్యాన పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పుల పర్యవేక్షణకు నూతన నూతన సాంకేతిక పరిజ్ఞానం మేళవింపు ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో మైక్రో ఇరిగేషన్ ఉద్యాన పంటలకు ఐఓటీ సాంకేతికతను పరిచయం చేసే దిశగా క్రాపిన్ సంస్థ ప్రతినిధుల తో వర్చువల్‌గా, ఫసల్ సంస్థ ప్రతినిధులతో నేరుగా జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమా వేశం నిర్వహించారు. ముందుగా.. క్రాపిన్ టెక్నా లజీ సొల్యూషన్స్ అనే మరో సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ విసి ద్వారా సమీక్షించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా పండించే పంటలకు అవసరమైన సస్యరక్షణ పర్యవేక్షణ చర్యలను చేపట్టే నూతన డివైజ్ కు సంబంధించిన వివరాలను ఆ సంస్థ ప్రతినిధులు ప్రవీణ్‌రెడ్డి, నీరజ్ సాహు, వరుణ్ బానోత్‌లు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంత రం ఫసల్ సంస్థ ప్రతినిధులు.. ఆ సంస్థ అభివృద్ధి చేసిన ఐఓటీ ఆధారిత స్మార్ట్ వ్యవసాయ పరికరాల వినియోగం, వాటి ప్రయోజనాలు, అలాగే ఉద్యాన పంటలు, కూరగాయ పంటల్లో ఆటోమేటెడ్ ఇరిగేషన్-ఫర్టిగేషన్ సిస్టమ్‌ల అమలు విధానాలపై జిల్లా కలెక్టర్ కు సమగ్రంగా వివరించారు. మట్టి తేమ, ఉష్ణోగ్రత, ఆర్ద్రత, ఆకు తేమ తదితర కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు శాస్త్రీయ సాగుపై చేపట్టాల్సిన నిర్ణయాలను తీసుకునేలా సహకరిస్తున్న ఐఓటీ డివైజ్డ్ సాంకేతిక పరికరం.. డ్రిప్ ఉపయోగించే ఉద్యాన రైతులకు ఎంతో

..మిగతా 2లో

తొలగించిన యమున

కిడ్నీ ఏమైనట్లు..?

- బెంగుళూరు డాక్టర్ దొరికితేనే కేసు పురోగతి

- రెండు బృందాలతో గాలిస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-మదనపల్లె: కిడ్నీ రాకెట్ ఉదంతంలో ప్రాణాలు కోల్పోయిన యమునకు ఎడమవైపు కిడ్నీ లేదని పోస్టుమార్టం నివేదికలో వైద్యులు తేటతెల్లం చేశారు. అయితే ఆ కిడ్నీ ఏమైందనేది పోలీసులకు కూడా అంతుచిక్కడం లేదు. బెంగళూరుకు చెందిన ఓ యూరాలజీ డాక్టర్ మదనపల్లెకు వచ్చి గ్లోబల్ హాస్పిటల్‌లో యమునకు కిడ్నీ ఆపరేషన్ చేసి కిడ్నీని తొలగించాడని పోలీసులు చెబుతున్నారు. ఆ కడ్నీ గోవాకు చెందిన రంజన్ నాయక్‌తో బేరం కుదుర్చుకున్నట్లు సమాచారం. అయితే కిడ్నీ ఆపరేషన్ చేసిన బెంగుళూరు డాక్టర్ పరారీలో ఉండడంతో యమునకు తొలగించిన కిడ్నీ విక్రయించారా లేక, బెంగుళూరు లోనే ఎవరికైనా అమర్చారా.. లేక గోవాకు పంపారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కడ్నీ ఎవరికి చేర వేశారన్నది బెంగుళూరు డాక్టర్ దొరికితేనే తెలుస్తుందని పోలీసులు చెబుతున్నారు. పరారీలో ఉన్న అతనికి కోసం రెండు బృందాలు గాలిస్తున్నాయని, త్వరలోనే పట్టుకుంటామని డిఎస్పీ మహేంద్ర తెలిపారు. కాగా కిడ్నీ రాకెట్ కేసులో ఉన్న డాక్టర్ ఆంజినేయులు, టెక్నీషియన్లు బాలరంగడు, మెహరాజ్, పద్మ, సత్య, సూరిబాబులను డీఎస్పీ కార్యాలయంలో విచారిస్తూ పలు విషయాలను రాబడుతున్నారు.

'రామిరెడ్డి వారసులం మేమే'



విశాలాంధ్ర-చెన్నూరు: జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలంపై ఇటీవల ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్ సర్వే నెంబరు 58/ ఏ టు– ఏ టు లో 53 సెంట్లు ఉన్నదని, అది ఎండోమెంట్కే పూర్తి హక్కులు ఉన్నాయని ప్రైవేట్ వ్యక్తులతో ఖాళీ చేయాలని చెప్పడం జరిగిందని పెదపల్లె గణేష్ రెడ్డి తెలిపారు. అయితే చెన్నూరు వారి వీధికి చెందిన చెన్నూరు నాగయ్య 1921లో అదే వీధిలో చిన్న ఆంజనేయస్వామి గుడి నిర్మించి ఆ గుడికి ధూప దీప నైవేద్యాల కోసం 0.53 సెంట్లు స్థలంలో ఉన్న భూమిని గుడికి రాసి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆ గుడి ప్రైవేట్ వ్యక్తులు ఆధీనంలోనే ఉందేదని నాగయ్య అల్లుడు పెదబల్లి రామిరెడ్డి ధర్మకర్తగా ఉండి ఆ గుడిని నడిపించేవాడని, తదనంతరం ఆయన వారసులమైన మేమే ఈ స్థలంపై సంపూర్ణ హక్కులు ఉన్నాయని తెలిపారు. 1921 వ సంవత్సరం నుండి 2014 వ సంవత్సరం వరకు ఆంజనేయస్వామి గుడి ఎండోమెంటులో లేదన్నారు. అయితే తప్పుడు సీనియర్ నెంబర్లు చూపించి ఎండోమెంట్లో కొంతమంది చేర్చడం జరిగిందన్నారు అయితే చెన్నూరు వారి వీధిలోని ఆంజనేయ స్వామి గుడి మాత్రం ఎండోమెంట్లో లేదన్నారు. 2018 సంవత్సరంలో జూనియర్ సివిల్ కోర్టులో కేసు తేలలేదని జిల్లా కోరుకు అప్పీలు చేయడం జరిగిందన్నారు. ఎండోమెంట్ వారు ఏదైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని దౌర్జన్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. షాపుల పైకి వచ్చి ప్రైవేట్ వ్యక్తుల చేత షాపుల వారిని భయభ్రాంతులకు గురిచేయడం మంచి పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. కోర్టులో నాగయ్య అల్లుడు పెదపల్లి రామిరెడ్డికి గుడి ధర్మకర్తగా ఇవ్వడం జరిగిందని అప్పటి నుండి ఆయన కుమారులు వారి కుమారులు అనుభవించుకుంటూ వస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ స్థలంపై సర్వసంపూర్ణ హక్కులు మాకే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నా దగ్గర అన్ని రకాల డాక్యుమెంట్లు ఉన్నాయని డౌట్ ఉంటే ఎండోమెంట్ వారు చూసుకోవచ్చునని తెలిపారు.

అంగన్వాడి కేంద్రంలో ఘనంగా చిల్డ్రన్స్ డే

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కేంద్ర పరిధిలో ప్రభు నగర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా చిల్డ్రన్స్ డే కార్యక్రమా న్ని అంగన్వాడి సూపర్వైజర్ ప్రత్యూష ఆధ్వర్యంలో నిర్వహిం చారు. సూపర్వైజర్ ప్రత్యూష మాట్లాడుతూ బాలల దినోత్సవం పురస్క రించుకొని భారతదేశపు తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలల వేశారు. నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారన్నారు. అనంతరం చిన్నారులతో దేశ నాయకుల వేషధారణలు వేయించి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అంగన్వాడి కార్యకర్తలు లతాదేవి, అనురాధ, శ్రీదేవి, మంజుల, అన్నపూర్ణ, చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.

గాయపడిన కార్పెంటర్ మృతి

విశాలాంధ్ర-మదనపల్లె: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న కార్పెంటర్ జాకీర్ హుస్సేన్ శుక్రవారం మృతి చెందాడు. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు. మదనపల్లె పట్టణం, సైదాపేటకు చెందిన జాఫర్ హుస్సేన్ కుమారుడు జాకీర్ హుస్సేన్ (38) కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. ఇతనికి భార్య షాహీరా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా ఈనెల 11వ తేదీ స్థానిక బీకేపల్లె కాలనీలో ఓ ఇంటికి కార్పెంటర్ పనులు చేయడానికి ద్విచక్ర వాహనంలో వెళ్ళాడు. అక్కడ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలోని చంద్రకాలనీ బైపాస్ రోడ్ లో కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జాకీర్ హుస్సేన్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజారెడ్డి తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-కడప రూరల్: నగరంలోని చెమ్ముమియాపేట జడ్పీహెచ్ఎస్లో రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో రఫీక్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ బాలల దినోత్సవం దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా జరుపుకుంటామని, పిల్లలు దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని చెప్పడమైనది. మీకున్న హక్కులను మీరు ఉపయోగించుకొని ప్రతి చోటా మీరు ధైర్యంగా ముందుకు వెళ్లాలని తెలియజేశారు. అలాగే రెడ్స్ సంస్థ వారు చైల్డ్ మ్యారేజ్ పైన పిల్లలందరికీ ముఖ్యంగా గర్ల్స్ స్కూల్ లోకి వెళ్లి అవగాహన ఇస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు వారు చేస్తూ ఉండాలని మా వంతు సహాయాన్ని వారికి తప్పక అందిస్తామన్నారు. రెడ్స్ సంస్థ నుండి నిర్మలా మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. బాల్యవివాహాలు జరగకుండా పిల్లలు తమ వంతు కృషి చేయాలని 1098కి కాల్ చేసి మెసేజ్ ని ఇవ్వాలని సూచించారు. అనంతరం పిల్లలు నృత్యాలు, సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు పంపిణీ చేసి విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు హెచ్ఎం గాయత్రీ భాయి, స్కూల్ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పులపై..

సాంకేతిక పర్యవేక్షణ అవసరం

మొదటి పేజీ తరువాయి

ఉపయోగపడగలదని భావించారు. ఈ నూతన సాంకేతికత నీటి వినియోగ సమర్థతను పెంపుదల చేయడంతో పాటు ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందన్నారు. వ్యాధుల ముందస్తు హెచ్చరికల ద్వారా పంటలకు రక్షణ, అలాగే పంట దిగుబడిలో పెరుగుదల వంటి ప్రయోజనాలు అందిస్తుందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆధునిక ఐటీ వ్యవసాయ సాంకేతికతను అభినందిస్తూ రైతులకు విశేషంగా ఉపయోగపడగలదని తెలిపారు. మైక్రో వెదర్ స్టేషన్స్, ఇరిగేషన్, డీసీజ్ మొదలైన పరిస్థితులను కనుగొనేందుకు.. జిల్లా ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ అధికారులు ఈ సాంకేతికతను రైతులకు కూడా పరిచయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సతీష్ కుమార్, ఏపీఎంఐపి పీడి వెంకటేశ్వర రెడ్డి, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్స్, ఫసల్ టీమ్ తరపున అనిల్ నాయక్ (స్టేట్ హెడ్), విగ్నేష్ (టెర్రిటరీ మేనేజర్), ప్రదీప్ (ఏరియా సేల్స్ ఆఫీసర్-కడప) తదితరులు పాల్గొన్నారు.

అతిథులొచ్చారు!

మొదటి పేజీ తరువాయి

మూడు అడుగుల ఎత్తు, మూడు కిలోలకు పైగా బరువు కలిగిన ఈ స్టార్కులు దాదాపు నాలుగు నెలల పాటు నెల్లూరు జిల్లాలోని పులికాట్ సరస్సు, నేలపట్టు ప్రాంతాలతో పాటు సత్యసాయి జిల్లా చిలమతూరు మండలం లోని రెండుగ్రామాలును మాత్రమే తమ తాత్కాలిక నివాసంగా మార్చుకుని పెద్ద పెద్ద చెట్ల పైన గూళ్ళు ఏర్పాటు చేసుకుని ఇక్కడే గుడ్లు పెట్టి శీతాకాలం ముగిసే సరికి పిల్లలతో కలిసి తిరిగి తమ స్వస్థలం సైబీరియాకు ప్రయాణిస్తాయి. అలాంటి ఈ పక్షులు మొదటిసారి లింగాలకు వచ్చాయి. ఈసారి శ్రావణ-కార్తీక మాసాల్లో మంచి వర్షాలు కురవడంతో, లింగాల కుడి కాలువల ద్వారా చెరువులు నీటితో నిండి తారసపడడం ఇవి ఇక్కడికి భారీ సంఖ్యలో రావడానికి ప్రధాన కారణమైంది. ప్రస్తుతం చెరువు పరిసరాల్లో ఈ పక్షుల కిలకిల శబ్దాలతో నిండిన దృశ్యం లింగాల ప్రజలకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. సత్యసాయి జిల్లా నెల్లూరు జిల్లా లలో ఈ పక్షులను దేవతా పక్షులుగా చూస్తారు. ఇవి వచ్చాయంటే తమప్రాంతానికి అదృష్టం వచ్చినట్టుగా పొంగిపోతారు. అలాంటి ఈ స్టాక్ పక్షులు ఇప్పుడు లింగాలలో దర్శనమిస్తున్నాయి. విదేశీ అతిథుల రాకతో లింగాల చెరువు సరికొత్త వన్నెలతో కళకళలాడుతోంది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలనుకునేవారికి,ప్రకృతి ప్రేమికులకు, వీక్షకులకు ఇది ఒక అద్భుత దృశ్య విందు.

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంను

పగడ్బందీగా నిర్వహించండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఇంటింటి సర్వేలో భాగంగా కుష్ఠువ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు..జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఈనెల 17 నుండి 30 వరకు14 రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా జరగనున్నందున జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ కమిటీ సంబంధిత శాఖల అధికారులు కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అందర్నీ పరీక్షించి ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స చేయవలసిందిగా ఆదేశించారు.కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వ పరంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడంజరుగుతుందన్నారు.కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సహాయం అందించగలిగితే వ్యాధిని త్వరితగతిన నివారించ వచ్చున్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సహాయం అందించగలిగితే వ్యాధిని త్వరితగతిన నివారించ వచ్చున్నారు.కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు నవంబర్ 17 నుండి 30వరకు గుర్తించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చర్మంపై స్పర్శ, నొప్పి,దురదలేని మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడుపులు, నొప్పిగావున్న నరములపై లక్షణాలకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స అందించబడు తుందన్నారు. జిల్లా వైద్యాధికారి జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి కుష్టు వ్యాధి వల్ల ఎవరికి అంగవైకల్యం రాకుండా కాపాడవలెనని సూచించడం జరిగింది..ఈ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి,డిపిఎం డాక్టర్ శేషు భూషణ్ రెడ్డి, జిల్లా ఆర్బీఎస్ కె కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఎంపీపీ లక్ష్మీనరసమ్మపై అవిశ్వాస తీర్మానం

మొదటి పేజీ తరువాయి

దిగిపోవాల్సి వచ్చింది. గత సంవత్సరం కాలం నుండి ఎంపీపీని వైదలగించాలని మెజార్టీ ఎంపీటీసీలు చెబుతూ వస్తున్నారు. గత మూడు నెలల క్రితం ఎంపీటీసీ సభ్యులు స్థానిక ఎంపీడీవోకి సీఈఓకి అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. వీటిని ఎంపీడీవోపై అధికారులకు తెలపడంతో తదుపరి మదనపల్లి సబ్ కలెక్టర్కు తీర్మానం నోటీస్ ఎంపీటీసీలు ఇవ్వడంతో వాటిని పరిశీలించిన ఆమె శుక్రవారం ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్లో ప్రస్తుత ఎంపీపీ లక్ష్మీనరసమ్మకు వ్యతిరేకంగా 10మంది ఎంపీటీసీలు చేతులెత్తారు దీంతో గత మూడు నెలల నుండి జరిగిన అవిశ్వాస తీర్మానానికి తెరదించారు. ఎంపీపీ పీఠం నుండి ఎంపీపీ దిగాల్సి వచ్చింది. తదుపరి ఎంపిపిని ఎవరిని ఎన్నుకుంటారో వేచి చూడాల్సిందే.

మట్లి పంచాయతీలో సహకార సంఘం 72వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని మట్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 72వ సహకార సంఘ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి చైర్మన్ నాగరాజు నాయుడు, జిల్లా సహకార ఈ కార్యక్రమానికిశాఖ అధికారి ప్రకాష్ సహకార జెండాను ఎగరవేయడం జరిగింది. జిల్లా సహకార శాఖ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ భారత దేశంలో సహకార ఉద్యమానికి పండిట్ జోహర్ లాల్ నెహ్రూ ఆధ్యుడని ప్రతి సంవత్సరం నెహ్రూ పుట్టినరోజు నవంబర్ 14వ తేదీన సహకార వార్షికోత్సవం చేస్తామని అన్నారు. ఇప్పుడు 20వ వార్షికోత్సవ దేశవ్యాప్తంగా అన్ని సహకార సంఘాలు ఈ ఉత్సవాలు జరుపుకుంటాయని తెలిపారు. మట్లి సహకార సంఘం చైర్ పర్సన్ నాగరాజు నాయుడు మాట్లాడుతూ ఇప్పటి వరకు 294 మంది రైతులకు 3.10 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం 366 మందికి 12.51 కోట్లు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేశామని తెలిపారు. పొద్దుటూరు సహకారం శిక్షణ కేంద్రం ఫ్యాక్టరీ సాయినాథ్ మాట్లాడుతూ క్రమశిక్షణ కేంద్రం ద్వారా నిరుద్యోగులకు మరియు సహకార సిబ్బందికి ప్రతి సంవత్సరం శిక్షణ తరగతులు నియమిస్తామని నిరుద్యోగులకు సహకార శిక్షణ ఆరు నెలలు పాటు పొందిన తర్వాత ప్రభుత్వం తరఫున సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. సహకార సంఘం సభ్యులు ఆంజనేయులు, వెంకటరమణ, సబ్ డివిజనల్ సహకార శాఖ అధికారి ఎస్ఎండి హబీబుల్లా మరియు సంఘం సీఈఓ జాఫర్ వాలి, ఇన్స్పెక్టర్ శివప్రసాద్, డీసీసీబీ సూపర్ వైజర్ ప్రదీప్ రెడ్డి, సంఘం సిబ్బంది సాయి ప్రకాష్, నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-వీరబల్లి: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ప్రముఖ న్యాయవాది, బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక యెస్వికేఆర్ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే మొక్కలు నాటించి నీరు పోశారు. ఆయన మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మొక్కలు నాటడం వల్ల మానవాళి మనుగడకు ఎంతో దోహదపడు తుందని వివరించారు.పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, చెట్లే జీవరాశి మనుగడకు ఆధారమని, పర్యావరణ పరిరక్షణకు అందరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.మొక్కలు నాటడంతో పర్యావరణ సమతుల్యం ఏర్పడి సకాలంలో వర్షాలు కురిసే అవకాశం ఉంద న్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అప్పుడే మనిషి మనుగడ బాగుంటుందన్నారు. ఎక్కడైతే చెట్లు ఎక్కువగా ఉంటా యో అక్కడ పర్యావరణ పరిరక్షణ ఉంటుందని, మంచి గాలి, వానలు పడతాయని తెలిపారు. విఆర్డియస్ సురేంద్రారెడ్డి, కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి, నాగూర్ రెడ్డి, శ్రీహరి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో జవహర్లాల్ నెహ్రూ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని జరుపుకుంటామన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు,పింఛా,ద అరిజన పాఠశాల, ఎం.కె.ఆర్ జూనియర్ కళాశాల, లిటిల్ ఫ్లవర్ పాఠశాల, మాధురి పాఠశాల శారద పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు.

విద్యా హక్కు చట్టాన్ని సవరించండి

- ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి ఎస్టీయూ వినతి

విశాలాంధ్ర-పులివెందుల: విద్యాహక్కు చట్టాన్ని సవరించాలని ఎస్టీయూ నాయకులు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి విన్నవించారు. ఆ మేరకు ఆయన స్వగృహంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు సంగమేశ్వరరెడ్డి, పలువురు ప్రాంతీయ నాయకులు శుక్రవారం ఎమ్మెల్సీని కలుసుకున్నారు. వారు మాట్లాడుతూ 25 నుంచి 30 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో సర్వీస్ కలిగిన వారు కూడా నేడు మళ్లీ టెట్ పరీక్ష రాసి అర్హత నిరూపించుకోవాల్సిన అవసరం ఏముందని, విద్యా హక్కు చట్టంలోని 23వ సెక్షన్ ను సవరించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి లక్ష ఇరవై వేల మంది ఉపాధ్యాయుల సమస్యను తీసుకెళ్లాలన్నారు. ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఒకవైపు న్యాయ పోరాటం చేస్తూనే మరోవైపు చట్టసభల్లో పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని కోరారు అలాగే అశాస్త్రీయమైన లోపబోయిష్టమైన విధానంలో ప్రస్తుతం

ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని ప్రదం అనే ఎన్జీవో ఈ ప్రశ్న పత్రాలు తయారు చేయడం వలన పాఠ్యపుస్తకాలలోని కంటెంట్ కు ప్రశ్నాపత్రాలకు సంబంధమే లేదని ఒకటి, రెండు తరగతుల విద్యార్థికి 8పేజీల ప్రశ్నాపత్రం 80మార్కులకు ఇచ్చి రెండున్నర గంటలో రాయమనడం ప్రతి ప్రశ్న అప్లికేషన్ అప్లికేషన్ మెథడ్‌లో ఉండటం పాఠ్యపుస్తకాలలోని అంశాలు కాకుండా ఇతర అంశాలు పరీక్షలకు రావడం ఫలితంగా విద్యార్థికి పరీక్షల పై నమ్మకం పోతుందని పరీక్షలు అంటే ఒక భయావత్వాత వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని, ఉపాధ్యాయులకు కూడా ఇది విపరీత పని ఒత్తిడి గా ఫలితం లేని పనిగా మారిందని రాబోవు విద్యాసంవత్సరానికైనా అసెస్మెంట్ పుస్తకాలను పక్కన పెట్టాలని మూల్యాంకన విధానాన్ని సవరించేలా విద్యాశాఖకు సూచన చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం నేతలు ఎమ్మెల్సీని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై తనవంతు పరిష్కారమందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీనిచ్చారు. బండి సుధాకర్ రెడ్డి, మునిబాబు, ఏవి సుధాకర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, దాదా పీర్ మహేశ్వర్ రెడ్డి కె.వి.భాస్కర్ రెడ్డి జి.శివారెడ్డి, పి.అలీబాబా, పి.వి.పద్మనాభ రెడ్డి, శ్యాం కుమార్ రెడ్డి, రాజారెడ్డి, శివశంకర్ రెడ్డి, బాలచంద్రారెడ్డి, ధర్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోవిందు, జనార్ధన్ రెడ్డి, కుళ్లాయ్ బాబు, మహబూబ్ బాషా, మహేశ్వర రెడ్డి, గౌతమ్, సురేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిల్డన్స్‌డే

విశాలాంధ్ర-పులివెందుల: మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామంలో జెడ్పీ, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పధానోపాధ్యాయులు వెంకటనాయుడు మాట్లాడుతూ నెహ్రూకి బాలలంటే చాలా మక్కువ అని అందువల్ల అయన జన్మదినం గౌరవార్థం బాలల దినోత్సవం జరుపుకొంటున్నారన్నారు. ఎక్కడ అయితే అందం, ఆనందం, ఆహ్లాదం, ఆప్యాయత, అద్భుతం, ఆలోచనలు ఉన్నాయో అక్కడ పిల్లలు ఉంటారని ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్రలు తెలియజేశారు. తర్వాత నెహ్రూ చిత్రపటానికి రోజా పూలదండ వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు నాయుడు, సరోజవాణి, సూరుడు నాయక్, విజయలక్ష్మి, మధుసూదన్ రెడ్డి, నాగరాజు నాయక్, వల్లి సాబ్, శ్రీనివాసులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-వేంపల్లి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత, సామాజిక భద్రత "మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన షఫీన్నీషా బేగం, డిహెచ్ఈఓ, తాళ్లపల్లి మాట్లాడుతూ వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత, అన్నది భవిష్యత్తుకు భరోసా లాంటిదని తెలియజేశారు. ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి విద్యార్థులకు సామాజిక పరిశుభ్రత విలువను, సమాజానికి తెలియ చేయవలసిన బాధ్యత, మన మీద ఉందని ఉద్బోధించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, డాక్టర్ మల్లేశ్వరమ్మ, వినోద్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలలంటే నెహ్రూకు ఎంతో ఇష్టం: ధ్రువ

విశాలాంధ్ర-పులివెందుల: భారత మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు బాలలంటే ఎంతో ఇష్టమని పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి కొనియాడారు. వేంపల్లి శ్లోకా పాఠశాల, నారాయణ పాఠశాలలలో శుక్రవారం నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బాలలంటే ఇష్టంకావడంతో నెహ్రూ పుట్టినరోజున బాలల దినోత్సవం జరుపుకుంటారన్నారు. ప్రతి విద్యార్థికి నెహ్రూ జీవితం ఆదర్శంకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేష్, ఉత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలోని గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ నెల 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ వారోత్సవాలను విద్యార్థులు, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మెడికల్ కాలేజ్ ప్రయివేటీకరణ అడ్డుకుంటాం: నిసార్

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామని వైసిపి మదనపల్లె సమన్వయ కర్త నిసార్ అహమ్మద్ స్పష్టం చేశారు. కోటి సంతకాల రచ్చబండ మదనపల్లె నియోజకవర్గంలో సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరుగుతోంది. ఇందులో భాగంగా మదనపల్లె రూరల్ బసినికొండ, రామాచార్లపల్లిలో శుక్రవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పింపి విధానానికి వ్యతిరేకంగా ప్రజల నుండి అనూహ్య రీతిలో స్పందన వస్తోందని, ఇది చూసి వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చర్యలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని నిసార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనూషారెడ్డి, వెలుగు చంద్ర, బవాజాన్, కరుణాకర్ రెడ్డి, కత్తి రాజు, వి.ఎస్.రెడ్డి, ఇర్ఫాన్ షేక్, నాగరాజ్ రెడ్డి, వాసుదేవా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, మహేష్, లక్ష్మీదేవి, రహమతుల్లా, శంకర్ నాయక్, చరణ్ పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మదనపల్లె: పట్టణంలో ఈ నెల 16న జరుగు మాలమహానాడు రాష్ట్ర మహాసభకు మాల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యమాల సుదర్శనం పిలుపునిచ్చారు. పట్టణంలోని మాల మహానాడు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యమాల సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మాలలపై జరుగుతున్న దాడులు, అత్యాచారలు, అనేక సమస్యలపై ఈ నెల 16న మదనపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రకు చెందిన దళిత మేధావులతో కలిసి మాల మహానాడు మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. మహాసభకు వేలాదిమంది మాల కుటుంబ సభ్యులు అందరూ స్పందించి కలిసికట్టుగా మన హక్కుల పోరాటం కోసం కలిసి ఈ సభ రావాలని ఆయన కోరారు. నాయకులు యమాల చంద్రయ్య, గుండా మనోహర్, మల్లెల మోహన్, చింతపర్తి శివయ్య, ప్రశాంత్, గంగరాజు, కృష్ణ మూర్తిలు పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకులో అఖిల భారత సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర-మదనపల్లె: 72వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం మదనపల్లె టౌన్ బ్యాంకులో సహకార సంస్థలలో డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించడం, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడం, పారదర్శకత, జవాబుదారీతనం కలిగివుండటం అను అంశంపై సమావేశం జరిగినది. డివిజినల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ రోషన్ జమీర్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. సమావేశానికి అధ్యక్షత వహించిన బ్యాంక్ ఛైర్మెన్ నాదెళ్ళ విద్యాసాగర్ మాట్లాడుతూ మదనపల్లె టౌన్ బ్యాంక్‌లో డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా యూపీఐపేమెంట్స్ అయిన ఫోన్-పే, గూగుల్-పే, పేటిఎం అమలుకు, మొబైల్ బ్యాంకింగ్ సదుపాయములు కల్పించుటకు రిజర్వ్ బ్యాంక్ వారు అనుమతించారని, ఈ ప్రక్రియ ఈ నెలాఖరుకు పూర్తి కాగలదని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తరువాత మదనపల్లె టౌన్ బ్యాంక్, ఇతర వాణిజ్య బ్యాంకుల వలె బ్యాంకు ఖాతాదారులకు అన్ని సదుపాయములు కల్పించినట్లు అవుతుందని తెలిపారు. సమావేశంలో బ్యాంక్ వైస్ఛైర్మెన్ భాస్కర్ కుమార్, డైరెక్టర్లు రవీంద్రనాథ్, రవికాంత్, ముక్తియార్బన్, సోమశేఖర్, నాదెళ్ళ శివ, ఆకుల క్రిష్ణమూర్తి, సర్దార్ ఖాన్, జోలెపాళెం దేవేంద్ర, రామిశెట్టి భాస్కర్, నిరంజన్, ప్రొఫెషనల్ డైరెక్టర్లు ప్రసాద్, కోటేశ్వరరావు, సహకార శాఖ అధికారులు ప్రవీణ్, రెడ్డెప్ప, మురళి, బ్యాంక్ సీఈవో ప్రసాద్, మేనేజర్ రవిచంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మోసపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-సింహాద్రిపురం: శనగ విత్తనాలు, ఎరువుల సరఫరా కోసం అంకాలమ్మ గూడూరు సచివాలయం పరిధిలోని విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్‌కు రైతులు చెల్లించిన సుమారు రూ.25లక్షల డబ్బును తీసుకొని సదరు అధికారి ఉడాయించడంపై ఏపీ రైతు సంఘం, సిపిఐ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకాలమ్మ గూడూరులో మోసపోయిన రైతులతో కలిసి మీడియా సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణ ఆలోచించడం వల్లే కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులలో ఏమాత్రం భయం లేకుండా ఇలాంటి చర్యలు పునరావృతం అవుతున్నాయని సచివాలయ వ్యవస్థ వచ్చినప్పటి నుండి అనేకమంది కిందిస్థాయి ఉద్యోగులు పెన్షన్ డబ్బులు అయితే నేమి పంచాయతీ నిధులు అయితే నేమి ఇవాళ శనగ విత్తనాలు ఎరువుల పేరుతో దాదాపు రూ.25లక్షలు పైగా మోసం చేయడానికి అధికారులే కారణం అవుతున్నారని గవర్నమెంట్ ఉద్యోగం పేరుతో నామమాత్రపు చర్యలు తీసుకోవడం వల్లనే అధికారులలో భయం బాధ్యతా లోపించిందని ఏపీ రైతు సంఘం, సిపిఐగా ఆరోపించారు. ఏపీ రైతు సంఘం, సిపిఐ బాధిత రైతులతో కలిసి పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. కౌలు రైతులు దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మల్లికార్జున రెడ్డి, బాధిత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కలికిరి: రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి హరి ఈనెల 16వ తేదీ ఆదివారం మదనపల్లిలో జరుగు హలో మాల చలో మదనపల్లి రాష్ట్ర మాల మహానాడు సభను జయప్రదం చేయాలని అంబేద్కర్ వారసులకు మాల పెద్దలకు మాల సోదరులకు మాల అక్కచెల్లెమ్మలకు ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: మండలంలోని కోళ్ళబైలు పంచాయతీ, అమ్మ చెరువు మిట్టలో గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో మన భారత జాతీయ గీతం వందేమాతరం గీతం 150వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ లీనా కుమారి, సిబ్బంది పిల్లలు వందేమాతరం గీతం ఆలపించారు. "వందేమాతరం" అంటే "తల్లిని నమస్కరిస్తున్నాను" అని అర్థం నినాదంతో పట్టణ కూడలిలో ర్యాలీ నిర్వహించి వందేమాతరం గీతం ఆలపించి ప్రజలకు దీని గొప్ప తనం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ లీనా కుమారి, వార్డెన్ స్వీటీ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

విశాలాంధ్ర-మదనపల్లె: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలతో సమానమని ఎంఈవో-2 రాజగోపాల్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ముని గోపాలకృష్ణలు పాల్గొన్నారు. శుక్రవారం పట్టణంలోని గొల్లపల్లి సర్కిల్‌లో గల ప్రధానశాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంఈఓ-2 రాజగోపాల్, డాక్టర్ ముని గోపాలకృష్ణ, మునిరత్నం, ప్రముఖ మోటివేటివ్ స్పెషలిష్ట్ రామ్మూర్తి, లింగాల యుగంధర్ ఆచారి, విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయుడు రెడ్డెప్ప, రామ్మోహన్ నాయుడు, శారద, నిషారాణి, డాన్స్ టీచర్ లావణ్య తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జయమ్మ, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

చైతన్యలో చిల్డన్స్ డే సందడి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి చైతన్య హై స్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు నవంబర్ 14న ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ప్రసంగాలు, నృత్యాలు, స్కిట్స్, ఫ్యాన్సీ డ్రస్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణం పిల్లల నవ్వులతో, రంగురంగుల కార్యక్రమాలతో సందడిగా మారింది. పాఠశాల ఛైర్మన్ చక్రపాణి రెడ్డి గారులి ముఖ్య అతిథిగా హాజరై చాచా నెహ్రూ చిన్నారుల పట్ల చూపిన ప్రేమను స్మరించుకున్నారు. విద్యార్థులలోని వివిధ ప్రతిభలను వెలికితీయడంలో ఇటువంటి వేడుకలు కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. వేడుకలో హాజరు ఉన్న విద్యార్థులందరికీ పాఠశాల తరఫున ప్రత్యేక గిఫ్టులు పంపిణీ చేయడం విశేషం. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సక్రియంగా పాల్గొనడంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

సైబర్ థ్రెట్ ఇంటెలిజెన్స్‌పై అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగం వారు 'డీప్ లెర్నింగ్ మోడల్స్ ఫర్ ప్రిడిక్టివ్ సైబర్ థ్రెట్ ఇంటెలిజెన్స్ అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సప్తగిరి ఏలుమలై, సీనియర్ నెటవర్క్ సెక్యూరిటీ లీడ్, ఆల్ఫా డేటా ఎల్ఎల్సి, అబుదాభి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ రంగంలో పెరుగుతున్న ముప్పులను ముందస్తుగా గుర్తించడంలో డీప్ లెర్నింగ్ మోడల్స్ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఆధునిక సైబర్ దాడులు క్రమంగా సమస్యాత్మకంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న భద్రతా ప్రమాణాలు మాత్రమే సరిపోవని, సమస్యలను ముందుగా గ్రహించగలిగే మేధస్సు కోసం డీప్ లెర్నింగ్ మోడల్స్ కీలకమని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ పద్మ, కోఆర్డినేటర్స్ శివరామన్, గీతాంజలి, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనతో ఒరిగింది ఏమీలేదు

విశాలాంధ్ర-మదనపల్లె: మంత్రులు వచ్చారు.. వెళ్ళారు... మదనపల్లె జిల్లాపై స్పష్టమైన హామీ ఏదీ..!? మదనపల్లె కేంద్రంగా జరిగిన కిడ్నీ రాకెట్‌పై ఏమి చర్యలు తీసుకున్నారు, హాస్పిటల్ సీజ్ చేస్తారా, ఇంక ఎవరికి, ఏమి, సంబంధాలు వున్నాయనే విషయాలు వెల్లడించక పోవడం దురదృష్టకరం అన్నారు. మాటైన మాట్లాడని మంత్రి రాంప్రసాద్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మెడికల్ కాలేజ్ పిపిపి విధానంపై ఏమీ మాట్లడని వైద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ అంటూ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు గుప్పించారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో కూటమి మంత్రుల మదనపల్లె పర్యటనలో మదనపల్లె అభివృద్ధి విస్మరించారని అన్నారు. రెడ్డీసాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణానికి గురువారం కూటమి పార్టీలకు చెందిన ముగ్గురు మంత్రులు వచ్చారు. వారు రావడానికి ముందు మదనపల్లె ప్రజలు ఎంతో ఆత్రుతతో మదనపల్లెపై వరాలజల్లు కురిపిస్తారని ఎదురు చూశారు, వారు వచ్చిన తరువాత ఎందుకు వచ్చారు, ఏమీ ఇచ్చారు అని ప్రశ్నించుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వారి పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకమండలి ప్రమాణ స్వీకారం తప్ప ప్రజలకు ఉపయోగపడింది శూన్యం, ప్రజాధనం వృధా పర్యటనగా అభివర్ణించారు.

అదృశ్యమైన బాలిక

- ఆచూకీ కనుగొన్న పోలీసులు

విశాలాంధ్ర-మదనపల్లె: పట్టణంలోని రంగారెడ్డి కాలనీకి చెందిన శశికు మార్ ఏడేళ్ల కుమార్తె ఎన్జిఆర్ పాఠశాల విద్యార్థిని అంజలీ గ్రేస్ అదృశ్యం అయింది. దీన్ని చాలెంజింగ్ గా తీసుకుని అన్నమయ్యజిల్లా ఎస్పి దీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మదనపల్లి డిఎస్పి మహేంద్ర సూచనలతో ఒకటవ పట్టణ సీఐ మహ్మద్ రఫి ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది వేరు వేరు బృందాలుగా దర్యప్తు చేపట్టారు. సరిగ్గా రెండు గంటల సమయంలోనే బాలిక ఆచూకిని రాజంపేటలో కనుగొన్నారు. విచారణలో భాగంగా మతి స్థిమితం సరిగా లేని బాలిక పెద్దమ్మే బాలికను తీసుకెళ్లిపోవడం బయట పడింది. రెండు గంటల్లో బాలిక ఆచూకి కనుగొన్న పోలీసు సిబ్బందికి బాలిక తల్లిదండ్రులు, ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

రూ.30వేలు ఆర్థికసాయం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ శివార్లలో వైఎస్ జగనన్నకాలనీకి వెళ్లే దారిలో స్నేహిత అ మృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న భవన నిర్మా ణంలో భాగంగా సోమవారం నుండి మొదలు పెడుతున్న స్లాబ్ పనులకు న్యాయవాది కరుణా కర్ రెడ్డి రూ.30వేలు ఆర్థికసాయం శుక్రవారం అందజేశారు. ఆ మేరకు మొత్తాన్ని శుక్రవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకు భవన నిర్మాణం ఆవరణలో అందజేశారు. సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న విద్య, వైద్య, పర్యావరణ కోవిడ్ ప్రకృతి విపత్తు లలోను, ఉచిత కోచింగ్,నేత్రదానం లాంటి అన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతిఒక్కరు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పుట్టినరోజు, వివాహం లాంటి ఏ శుభ కార్యక్రమాలు గాని జ్ఞాపకార్థాలు, ఆత్మీయ కలయిక సమావేశాలు లాంటి సందర్భంగా అయినా విరాళాలు అందజేయవచ్చు అని కోరారు. ఈ భవన నిర్మాణం లో భాగంగా స్లాబ్ పనులకు చేయూత అందించిన సీనియర్ న్యాయవాది కరుణాకర్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో బిజెపి సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: బీహార్‌లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడం పట్ల పులివెందులలో పూలంగళ్ళు సర్కిల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ బాణా సంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పాలనపట్ల బీహార్ ప్రజలు మరోసారి విశ్వాసం వ్యక్తం చేస్తూ సంక్షేమ పథకాల పట్ల బడుగు బలహీన పీడిత వర్గాల కోసం చేస్తున్నటువంటి కృషి పట్ల విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఓట్ల దొంగతనం అనే నినాదంతో తప్పుడు సంకేతాలు ప్రజలకు పంపాలని ప్రయత్నించిన బీహార్ ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారన్నారు. బీహార్లో మరో మారు డబల్ ఇంజన్ సర్కారు ఏర్పడటంలో ఎన్డీఏ పక్షంలో ప్రత్యేకించి బిజెపి కేంద్ర నాయకత్వం పట్ల ప్రజలు చూపిన టువంటి విశ్వాసాన్ని తప్పనిసరిగా ఎన్డీఏ నిలబెట్టుకుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి, ఉపాధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు నవీన్ కుమార్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేష్ రెడ్డి, మాజీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, శ్రీరాములు, బిజెపి లక్ష్మయ్య, వాజ్పేయి, విజయలక్ష్మి, అనిల్, పగడాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లిలో...

వేంపల్లెలో శుక్రవారం బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి విజయం పట్ల వారందరూ శ్రీరామ్‌నగర్‌లో స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షురాలు సుష్మ, మండల నాయకుడు ఈశ్వర్‌రెడ్డి పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం: వేల్పుల

విశాలాంధ్ర-చెన్నూరు: మండలంలోని రామనపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ అభివృద్ధికి, రామనపల్లె తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అధ్యక్షుడు వేల్పుల సుబ్రహ్మణ్యం అన్నారు. రామనపల్లె తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేల్పుల సుబ్రమణ్యంను సన్మానించడం జరిగింది. అధ్యక్షుడు వేల్పుల సుబ్రమణ్యం మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని కల్పించినటువంటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి అన్నగారికి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణచైతన్య రెడ్డికి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి(బుజ్జన్న) అన్నగారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యదర్శి బడిగింజల మురళి, వెంకటేష్, పబ్బులేటి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి: ఏవో

విశాలాంధ్ర-రాజంపేట: ఎరువుల దుకాణాదారులు తప్పనిసరిగా స్టాక్ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఏవో నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఎరువు దుకాణాలను రెండ వ రోజు జిల్లా వ్యవసాయ అధికారి రాయచోటి వారి ఆదేశాల మేరకు సహాయ వ్యవసాయ సంచాలకులు రైల్వే కోడూరు యస్. మని, రాజంపేట వ్యవసాయ శాఖ అధికారి జి. నాగలక్ష్మి ఆధ్వర్యంలో వంద శాతం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఐదు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఈ తనిఖీలో ఎరువుల నిల్వలను మరియు స్టాక్ రిజిస్టర్‌లో బ్యాలెన్స్‌ను, డిబిటిలో బ్యాలెన్సు, ఇన్వాయిస్ లను గ్రౌండ్ బాలన్స్ లను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలరు కచ్చితంగా స్టాక్ రిజిస్టర్ నందు స్టాక్ అప్డేట్ ప్రతిరోజు పొందుపరచాలని తెలియజేశారు. ఎరువులు కొనుగోలు చేసే ప్రతి రైతుకు బిల్లు కచ్చితంగా ఇవ్వాలని కూడా తెలిపారు. అలాగే స్టాక్ బోర్డు నందు ఎరువుల స్టాక్స్‌ను కూడా పరిశీలించారు. దుకాణాదారులు నిబంధనలు వ్యతిరేకిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సమాజం గర్వించేలా పిల్లలు అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: సమాజంలో పిల్లలు గర్వించేలా అభివృద్ధి చెందాలని నేటి బాలలే రేపటి పౌరులు అన్న నినాదాన్ని గుర్తుచేస్తూ శుక్రవారం కడప నగరంలోని గురుకుల్ విద్యా పీఠ్ స్కూల్ నందు బాలల దినోత్సవం పురస్కరించుకొని చైర్మన్ ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టపడే జోహార్ లాల్ నెహ్రూ ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా మనం జరుపుకుంటున్నామని తెలిపారు. జాతి నాయకులను నిత్యం జ్ఞాపకం చేసుకుంటూ వారి కళ్ళను నెరవేర్చాలని వారి ఆశయాలను తీర్చాలని ఆయన కోరారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని దేశ కోసం పాటుపడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఆటపాటల నందు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల సీఈవో ఏఎల్ వివేకానంద, పాఠశాల డైరెక్టర్ ఎ.వీరకుమారి, డి. పల్లవి, ఏడి చంద్రమోహన్, వాణి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి నాయకులు సంబరాలు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని ప్రధాన కూడలిలో మండల బీజేపీ అధ్యక్షుడు రమణ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్డీఏ విజయోత్సవాన్ని బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో దినదినాభివ ృద్ధిగా, ప్రపంచంలోనే అగ్రస్థానంలోకి వెల్తుంది అని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచరాయుడు, నాగరాజ, మండల ఉపాధ్యక్షులు సుధాకర్ మునయ్య, సీనయ్యసెట్టి, పెంచలయ్య, సీనియర్ నాయకులు సుబ్బరాజు, గోపాలరాజు, సత్యంనాయుడు, సుబ్బరామరాజు,రెడ్డి రాజాచారి. మండల ప్రధాన కార్యదర్శులు హానుమాన్ నాయక్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు శివశంకర్ కార్యదర్శులు, క్రిషా?నాయక్ పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో రుణాలు అందించాలి

విశాలాంధ్ర-చెన్నూరు: వ్యవసాయ పనులకు అవసరమైన రుణాలు రైతులకు అందించే విధంగా కృషి చేస్తామని సహకార వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ముండ్ల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ సహకార సంఘం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు ఘనంగా నిర్వహించారు. పరపతి సంఘం చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ సహకార వారోత్సవాలు 14వ తేదీ నుండి 20 తేదీ వరకు సహకార వారోత్సవాలు ఆరు రోజులపాటు జరుగుతాయన్నారు. ఈ సహకార వారోత్సవాల్లో టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, మాజీ రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, సీఈవో గంగిరెడ్డి, మైనార్టీ నాయకుడు షబ్బీర్, అల్లాడు రాజశేఖర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నవగ్రహాలు ధ్వంసం

- బిజెపి నేతలు ఆగ్రహం

విశాలాంధ్ర-చెన్నూరు: మండలంలోని కొండపేట గ్రామంలో దాదాపు వందల సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసినటువంటి దేవస్థానం వద్ద నవగ్రహాలను ధ్వంసం చేయడం జరిగిందని అధ్యక్షుడు పెడబల్లె వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం విగ్రహాలను పరిశీలించారు. అనంతరం స్థానిక సీఐ కృష్ణారెడ్డితో మాట్లాడి విషయాలను తెలుసుకున్నారు. కడప జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విగ్రహాలు పగలగొట్టడం దుర్మార్గపు చర్యని, ఇలాంటి పనులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, లేకపోతే ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గోవింద్ గణేష్, ఇట్టెం శివరాం, శ్రీనివాస రాజు, వెంకటసుబ్బయ్య, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: స్థానిక కడప నగరంలోని, అక్కాయపల్లె, సాయిబాబా పాఠశాల యందు శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన "ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి " మాట్లాడుతూ పిల్లల దేశ భవిష్యత్తుకు పునాది రాళ్ళని పేర్కొన్నారు. సాయిబాబా పాఠశాల యందు పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మంచి నైతిక విలువలు, సురక్షితమైన విద్యా వాతావరణము కల్పించడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద లక్ష్యాలను సాధించాలని పిల్లలను మార్గనిర్ధేశకం చేశారు. ముఖ్య అతిథి స్థానిక కార్పోరేటర్ శ్రీదేవి మాట్లాడుతూ, "మొక్కై వంగనిది మానై వంగునా" అనే సామెతను ఈ సంధర్భముగా గుర్తు చేసుకుంటూ, నేటి పిల్లలే రేపటి పౌరులు, అలాగే పిల్లలు వినయ విధేయతలతో కలిగి ఉండి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను తెలుసుకొని పైకి రావాలని తెలిపారు. సాయిబాబా విద్యాసంస్థల వైస్ చైర్మన్ యం.వి. సాయిసుధీర్ కుమార్ రెడ్డి మట్లాడుతూ, ఈ రోజు విద్యావిధానంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని, ఆ మార్పులకు అనుగుణంగా పిల్లలకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. అలాగే చదువుతోపాటు అన్ని రంగాలలో కూడా అభివృద్ధి చెందాలని తెలిపారు. తదనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తదనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. హెడ్ మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

త్వరలో అధునాతన విమానయాన సేవలు

- కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సర్వీసులు చేరువ కానున్నాయని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో.. ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొదార్‌లు హాజరయ్యారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు నూతన టర్మినల్ బిల్డింగ్ కు నూతన రహదారుల ఏర్పాటు, అధునాతన స్నాక్ బార్ ఫుడ్ ఫెసిలిటీ, ఎయిర్ పోర్ట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు, మెరుగైన కార్గో సర్వీసులు, వాణిజ్య పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్, ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెన్స్, రిపేర్ ఓవరాల్ తదితర అంశాలపై ఎయిరోడ్రమ్ చైర్మన్, కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. ఎంపీ మాట్లాడుతూ.. కడప విమానాశ్రయ అభివృద్ధిలో భాగంగా గతంలో చేసిన ప్రతిపాదనల ఆమోదం మేరకు.. ఎయిర్ పోర్ట్ విస్తరణకు 75 ఎకరాల భూసేకరణ, నైట్ ల్యాండింగ్ కోసం సదుపాయాలు, న్యూ టెర్మినల్ బిల్డింగ్ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని ఈ విషయం జిల్లా ప్రజలకు శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో ఏయిర్ పోర్ట్ డిజిఎంలు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇంచార్జ్ దామోదర్, సభ్యులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ గొప్ప దేశభక్తుడు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో నారాయణ ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థలో, శ్లోకా హైస్కూల్లో బాలల దినోత్సవం అయిన నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ మాజీ సభ్యులు తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తులసి రెడ్డి మాట్లాడుతూ పండిట్ నెహ్రూకు బాలలంటే ఎంతో ఇష్టమని, అందువల్లనే ఆయన జయంతి నవంబర్ 14ను ప్రతి ఏటా బాలల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. భారతరత్న స్వర్గీయ పండి ట్ నెహ్రు గొప్ప దేశభక్తుడని, పరిపాలన దక్షుడని నవభారత నిర్మాతని తులసి రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల కరెస్పాండెంట్ నారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్లోకా హైస్కూల్ కరస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, సురేంద్ర, నాయకులు సుబ్రహ్మణ్యం, ధ్రువ కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

విజ్ఞాన వికాసానికి గ్రంథాలయమే వేదిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: గ్రంథాలయాలు కేవలం పుస్తకాలను భద్రపరిచే భాండాగారాలు కావని, అవి విజ్ఞాన వికాసానికి వేదికలని జిల్లా సమాచార శాఖ అధికారిని బి.పద్మజ అభివర్ణించారు. శుక్రవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా సమాచార శాఖ అధికారిని పద్మజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్, ఏంఈఓ రఫిక్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ రాజకుమార్, అధికారులు రాజకుమార్, సురేష్, నవాబ్‌జాన్, జేమ్స్, సుబ్బమ్మ, రామప్రతాప్, శేఖర్, వెంకటరమణ, గౌస్, ఇబ్రాం సాహెబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బిపిఎస్ స్కీంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 225(12.11.2025) ప్రకారము అనుమతి లేకుండా నిర్మించబడిన భవనాలు, ఆమోదించబడిన ప్లాన్లకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు (1.01.1985 నుండి 31.08.2025 మధ్యలో నిర్మించబడిన) మాత్రమే క్రమబద్ధీకరణ (రెగ్యులరైజేషన్) చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఇందుకు సంబంధించిన బిపిఎస్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని శేషఫణి విజ్ఞప్తి చేశారు. దరఖాస్తుతో పాటు రూ.10 వేలు చెల్లించి 12.03.2026 లోపు అపరాధ రుసుముతో తమ భవనాలను క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ కోరారు. అలాగే ఎల్ఆర్ఎస్ స్కీంకు సంబంధించి జి.ఓ.ఆర్.టి నెంబర్1173(27.10.2025) ప్రకారము దరఖాస్తు సమర్పణ గడువు మరో మూడు మాసాలు పొడిగించిన నేపథ్యంలో తమ అనుమతులు లేని లే అవుట్లు, ప్లాట్లను 23.01.2026 లోపు క్రమబద్ధీకరించుకోవాలని శేషఫణి కోరారు. ఆన్‌లైన్ ద్వారా కానీ మున్సిపల్ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగం యంత్రాంగాన్ని సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని కమిషనర్ సూచించారు. ప్రజలు పురపాలికకు సహకరించడం ద్వారా పట్టణ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని శేష పని కోరారు.

మదుమేహం నియంత్రణ మనచేతుల్లోనే..

విశాలాంధ్ర-పులివెందుల: మదుమేహం నియంత్రణ మన చేతుల్లోనే ఉందని నగరిగుట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఓఆర్ ప్రసన్నలత పేర్కొన్నారు. స్థానిక రవీంద్రనాథ పాఠశాలలో శుక్రవారం ఈ అంశంపై ఆమె అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మధు మేహం వయసు తో నిమిత్తం అందరికీ వస్తుందన్నారు. టైపు 1టైప్ 2 రెండు రకాల మదుమేహం ఉంటుందన్నారు. మదుమేహం వ్యాధిగ్రస్తులు పెరగ డానికి కారణం ఆహారపు అలవాట్లలో మార్పు, ఒత్తిడి జీవన విధానం, శారీరక శ్రమలేక పోవడం వంటివి కారణాలు కావచ్చునని తెలియజేశారు. వ్యాధిగ్రస్తులు తక్కువ ఆహారం... ఎక్కువ సార్లు తీసుకోవడం, ఫైబర్ ఫుడ్ వంటివి.. ఆతుకూరలు వంటివి ఎక్కువగా తీసుకోవడం, రోజువారి వ్యాయామం, ఫ్రీక్వెంట్‌గా పరీక్షలు చేసుకోవడం, క్రమం తప్పకుండ మాత్రలు వేసుకోవడం వంటివి చేయడం వల్ల వ్యాధిని అదుపులో ఉంచ వచ్చును అని తెలియజేశారు. వైద్య సిబ్బందిఏ చిలకమ్మ, సునీత, ఆశా కార్య కర్తలు రమీజ, రామాంజులమ్మ, టీచర్ భూ లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదం చేయండి: సిపిఐ

విశాలాంధ్ర-బద్వేలు: దేశ సంపదలోనే కాకుండా, చట్టసభలలో, అన్ని రంగాలలో అందరికీ వాటా కావాలంటూ ఈనెల 18వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ధర్నాలను, నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం శుక్రవారం పట్టణంలోని జేవి భవ నందు జరిగిన సమావేశంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ దేశంలో జనగణనలతో పాటుగా, కుల గణన జరగాలన్నారు. సిపిఐ బద్వేల్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా సహాయ కార్యదర్శిలు పి.వి రమణ, ఇమ్మానియేల్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, గూడూరు పెంచలయ్య చెన్నయ్య నాగసుబ్బయ్య వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి వేడుక

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: దివంగత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు ఆయా పాఠశాలల్లో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ-2 రామాంజనేయరెడ్డి, క్రాఫ్ ఉపాధ్యాయులు తుపాకుల చంద్ర ఓబులరెడ్డితో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో ఎన్నికలు ఏకగ్రీవం: వరదయ్య

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట ఏపీ ఎన్జీవో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికలు కడప జిల్లా చైర్మన్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జి.నాగేశ్వర్, సహాయ ఎన్నికల అధికారిగా నరసింహులు, పరిశీలకులుగా వాసన్‌లు వ్యవహరించారు. ఎన్నికల్లో ఏపీ ఎన్జీవో రాజంపేట అధ్యక్షులుగా ఎం.వరదయ్య, సహ అధ్యక్షులుగా ఎన్.హరిప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులుగా కే.కిరణ్, చంద్రమౌళి, విజయ కుమారి, కె.వి.టీ.వీ నాయుడు, పి.వెంకటేష్, కార్యదర్శిగా టి.విజయ్ కృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా బి. సరళ, ఎం. హరిప్రసాద్, ఈ.నరసింహులు, వెంకటసుబ్బయ్య, హర్షవర్ధన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బి.మణి, కోశాధికారిగా బి.శ్రీనివాసరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, కార్యదర్శి నిత్య పూజయ్య పాల్గొని మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి రమణ ఆధ్వర్యంలో ఉద్యోగులకు జిపిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, డి.ఏ, చైల్డ్ కేర్ లీవ్, పోలీసు వారికి సరెండర్ లీవ్ వంటి డిమాండ్లు నెరవేర్చుకునే విధంగా కృషి చేస్తామన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గం మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సాధనకు కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం నూతన కార్యవర్గానికి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా నాయకులు నంద్యాల రాజశేఖర్, పద్మనాభరావు, కోడూరు ఓబులేషు, మహాదేవ దేవేంద్ర, ప్రొద్దుటూరు సదాశివ, ఉద్యోగులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శాపంగా మారిన దాల్మీయ

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని, చిన్న కొమెర్ల వద్ద నిర్మించబడిన దాల్మియా సిమెంట్ పరిశ్రమ రైతులకు శాపంగా మారిందని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతులకు లాభం చేకూరకపోగా, ఫ్యాక్టరీ అత్యాశ, ప్రకృతిని చెరబట్టడం వల్ల దుగ్గనపల్లె, నవాబుపేట, తల మంచి పట్నం, చిన్న కొమెర్ల, పెద్ద కొమెర్ల తదితర గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని దాల్మియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిమెంటు ధూళిని అరికట్టే యంత్రాలను 24 గంటలు రన్నింగ్‌లో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని లేదంటే ఈ నెల 24వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు కడప జిల్లా సమితి, భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.

మధుమేహం ముప్పు-అందరికీ ఉందని చెప్పు

విశాలాంధ్ర-కడప: మధుమేహం ముప్పు-అందరికి ఉందని చెప్పు జిల్లా వైద్య, ఆరోగ్యా శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో పనిచేసే సిబ్బం దికి ప్రపంచ మధుమేహం సందర్భంగా బి.పి., షుగర్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ మధుమేహము, రక్త పోటును అదుపులో ఉంచుకొనుటకు ప్రతిరోజు తగినంత వ్యాయామం, ఆహార నియమాలు పాటిస్తూ, మానసిక ఒత్తిడిని తగ్గించుటకు యోగా చేయాలని తెలిపారు. డాక్టర్ శశిభూషణ రెడ్డి, డాక్టర్ రవి బాబు, డాక్టర్ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వేముల: స్థానిక గ్రంథాలయం వేములలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి ప్రారంభించారు. మొదట భారత దేశ మొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అలాగే ఆయనకు చిన్నపిల్లలు అంటే ఇష్టం కాబట్టి ఆయన పుట్టిన రోజున బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అని పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో శేషారెడ్డి, వేముల మాజీ సర్పంచ్ నాగేశ్వరమ్మ, ఓబుల్ రెడ్డి, యాదవ్ వలి విద్యార్థులు పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలు



విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక శాఖ గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దివంగత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ-2 రామాంజనేయ రెడ్డి గ్రంథాలయాల విశిష్టతను చిన్నారులకు వివరించారు. గ్రంథాలయ నిర్వాహకులు శ్రీనివాసరావుతో పాటు పలువురు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

20ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర-వీరబల్లి: సానిపాయ రేంజి నందు అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ ఆర్. జగన్నాథ్ సింగ్ ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డిఎఫ్ఓ.ఎస్. శ్రీనివాసులు సూచనల మేరకు రేంజి అధికారి వై.సి.రెడ్డి ఆధ్వర్యంలో రేంజ్ సిబ్బంది తాటిగుంట పల్లి దగ్గర గస్తీ చేస్తుండగా ఒక వాహనము రావడాన్ని గమనించి దానిని ఆపుటకు ప్రయత్నించగా నిలపకుండా పోగా దానిని వెంబడించి సిద్దారెడ్డిగారిపల్లి దగ్గర వాహనమును ఆపి అందులో ఉన్న ఇద్దరు పారిపోయారు. వాహనమును పరిశీలించగా అది ఇన్నోవా కారుగా గుర్తించారు. కారులో చూడగా ఎర్రచందము కొయ్యలు ఉండగా వాటిని తీసి లెక్కించగా 20 దుంగలు ఉన్నాయి. వాటి బరువు సుమారు 626 కేజీలు. దుంగలు మరియు కారు విలువ 10 లక్షలుగా ఉన్నదని ఈ దాడిలో సానిపాయ ఎఫ్ఎస్ఓ రజనీ, సానిపాయ ఎఫ్‌బీఓ లీలా శ్రీహరి మరియు సానిపాయ స్ట్రైక్ ఫోర్స్ సిబ్బంది మరియు సానిపయా బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నట్లు సానిపాయ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వై.సి. రెడ్డి తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు సుండుపల్లె విద్యార్థులు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో సత్తాచాటి రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న క్రీడలకు ఉమ్మడి కడప జిల్లా జట్లలో స్థానం సాధించారు. అండర్ 14బేస్ బాల్ జిల్లా జట్టులో నాగ చైతన్య,అండర్ 17 విభాగంలో సంధ్య, హ్యాండ్ బాల్ అండర్ 14 లో ఆఫీఫా, చందు ప్రియ, దీపికలు ప్రధాన జట్టుకు ఎంపిక కాగా,స్టాండ్ బైగా జైబా, అండర్-17 జట్టుకు అహనా ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షకీరా బేగం, ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు.

రూ.5లక్షల భీమా అందజేత

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: రాజుపాలెం మండలం వెలవలి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్త మద్దూరు హుస్సేనయ్యకు ఆక్సిడెంట్ అయ్యి ప్రమాదవశాత్తు చనిపోయారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు మద్దూరు హుస్సేనయ్య భార్య మద్దూరు లక్ష్మీదేవికు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి 5 లక్షల రూపాయలు భీమా మంజూరు చేశారు. ఈ చెక్కును ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆదేశానుసారం మద్దూరు లక్ష్మీదేవికు 5లక్షల రూపాయల చెక్కును టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, వెలవలి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పొన్నపురెడ్డి ప్రతాప్ రెడ్డి అందజేశారు.

9వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీకి చెందిన గుత్తేదారుడు సుమారు 1కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించే వరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా శుక్రవారం నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చౌడూరు మహబూబ్ భాష, 3వ వార్డు నాయకుల ఆధ్వర్యంలో వారితో పాటు కెకె ప్రసాద్ రెడ్డి, ఉమా మహేశ్వరెడ్డి, కిషోర్, ఓబలేసు, రఫీలు 9వ రోజు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షికు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, ఇంకా పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ మిల్లర్ కిందపడి బాలుడు మృతి

విశాలాంధ్ర -సంబేపల్లె: సంబేపల్లె మండలం శెట్టిపల్లి గ్రామం గాండ్లపల్లెకు చెందిన షణ్ముఖ వెంకట సాయి (12) ట్రాక్టర్ మిల్లర్ కిందపడి శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు గాండ్లపల్లికు చెందిన భారతికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. భారతి భర్త చనిపోవడంతో పిల్లలతో కలిసి గాండ్లపల్లెలో తల్లిదండ్రుల ఇంటి వద్ద ఉంటున్నట్లు తెలిపారు. ఆమె పెద్ద కుమారుడు షణ్ముఖ వెంకట సాయి శుక్రవారం పల్లె సమీపంలో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి ఆగి ఉన్న ట్రాక్టర్లు ఎక్కి స్టార్ట్ చేయడంతో పొరపాటున మిల్లర్ కింద పడి మృతి చెందారు. మృతి చెందిన బాలుడు అడవి కమ్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కల కారణాలపై ఆరాతీశారు.

దేవాదాయ భూమి స్వాధీనం

విశాలాంధ్ర -రామసముద్రం: మండలంలోని కురిజల గ్రామంలో వెలసిన చె న్నరాయ స్వామి ఆలయ భూములను శుక్రవారం ఈ ఓ రమణ స్వాధీనం చేసుకున్నారు ఎస్సై రమేష్ బాబు సిబ్బందితో వచ్చి మాన్యం భూములు వేలంపాటలో దక్కించుకున్న అదే గ్రామానికి చెందిన రెడ్డప్పకు స్వాధీన పరిచి ఇచ్చారు కురిజల గ్రామానికి చెందిన నాగభూషణంకు దేవాదాయ శాఖ కు హైకోర్టులో వా జ్యం నడుస్తుండగా దేవాదాయ శాఖకి హైకోర్టు అనుకూలంగా తీర్పు రావడంతో భూములు స్వాధీనం చేసుకున్నట్లు ఈవో రమణ తెలిపారు కార్యక్రమంలో మండల సర్వేయర్ నరేంద్ర మాజీ జెడ్పిటిసి ముని వెంకటస్వామి నాగరాజా టైలర్ నాగరాజా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

8వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని రామేశ్వరంలో గల బాల బాలికల గ్రంథాలయం నందు శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నవంబరు 14వ తేదీ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టనరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి కవి అయిన జింకా సుబ్రమణ్యం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల చిరునవ్వులు వారి అమాయకత్వం ఎల్లప్పుడూ వర్ధిల్లాలని కోరుకుంటూ పిల్లలు ప్రపంచానికి అత్యంత విలువైన వనరులు అని, వారే రేపటి భవిష్యత్తుకు ఒక గొప్ప ఆశ అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు రవి బాబు మరియు గ్రంథాలయా అధికారి ఎన్.ఉమాదేవిలు పాల్గొన్నారు.

కబ్జా కోరల్లో జమ్మికుంట చెరువు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు మార్గం శశి హాస్పిటల్ ప్రక్కన గల జమ్మికుంట చెరువును ఆక్రమించి అనధికార లేఅవుట్స్ వేశారని నేడు %ణదీూఖీ% ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు వారు మాట్లాడుతూ తిరుపతి రోడ్ మార్గంలో శశి హాస్పిటల్ పక్కన ఉన్న జమ్మికుంట ప్రభుత్వ భూమి ఆక్రమణలు మరియు అక్రమ లేఅవుట్లపై తక్షణ విదారణ జరిపి భూమిని స్వాధీనపరచుకోవాలి జమ్మికుంట ప్రాంతం ఎన్నేళ్లుగా ఆవులు, మేకలు మరియు ఇతర పశువులకు నీటి కుంటగా ఉపయోగంలో ఉందని ప్రజలందరికీ తెలిసి అది ప్రభుత్వ భూమి ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు ఈ ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి రహదారి వేసే పనులు చేపట్టి, భూమిని తమ స్వంత లేఅవుట్లుగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు దృష్టికి వచ్చింది ఇది పూర్తిగా చట్టవిరుద్ధం మాత్రమే కాక ప్రజా హితానికి, పశువుల నీటి అవసరాలకు కూడా నష్టం కలిగించే చర్యగా పరిగణించిపరిగణించి ఆక్రమణలపై వెంటనే రెవెన్యూ అధికారులు విచారణ జరిపి భూమిని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలి.ఆ భూభాగంలో అనధికారికంగా ఏర్పాటు చేయబడుతున్న అక్రమ లేఅవుట్లను పూర్తిగా రద్దు చేసి, ఇందులో పాలుపంచుకున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఈ ప్రాంతానికి సంబంధించి ప్రభుత్వ రికార్డులు, %ఖీవీదీ% స్కిచ్ మరియు పూర్వ స్థల వివరాలను పరిశీలించి ప్రస్తుత పరిస్థితిని క్లారిటీగా ప్రజలకు తెలియజేయాలని వినతి ఇలాంటి ప్రభుత్వ భూములపై భవిష్యత్తులో ఏ విధమైన అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు జరగకుండా కఠినంగా పర్యవేక్షణ చేపట్టాలిఈ సమస్యపై మీ కార్యాలయం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలోమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృతేజ. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బ శ్రీకాంత్. మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ఎన్ ఎస్ యు వై నాయకులు సంపత్. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు దిక్సూచి గ్రంథాలయాలే

విశాలాంధ్ర- పీలేరు: పాఠకులకు దిక్కుసూచి గ్రంథాలయలేనని పీలేరుగ్రంథాలయఅధికారిఅమరనాథ్తెలిపారు. 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పీలేరు శాఖా గ్రంథాలయం నందు ఘనంగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీహైస్కూల్ (మెయిన్ స్కూల్)నుండి విద్యార్థుల చే పీలేరు పట్టణం పుర వీధులలో ర్యాలీ నిర్వహించి. అనంతరం గ్రంథాలయం నందు పండిట్ జవహర్ లాల్ నెహు చిత్రపటానికి పూల వేసి వేడుకలను ఘనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిధిలు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు .జయపాల్ రెడ్డి ఉపాధ్యాయులు భాస్కర్ ప్యారుఖాన్ మనోహర్ మరియు రెడ్డి కుమారి పాల్గున్నారు.

శ్రీకర కో-ఆపరేటివ్ సొసైటీ ప్రారంభం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్డులో నూతనంగా శ్రీకర కో-ఆపరేటివ్ సొసైటీని మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర కుమార్, డైరెక్టర్ రాకేష్శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ శ్రీకర కో-ఆపరేటివ్ సొసైటీని 2015లో ప్రారంభించామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 28 బ్రాంచ్ ల ద్వారా సేవలు అందిస్తున్నామన్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 20వ బ్రాంచ్ ను ప్రొద్దుటూరులో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డైలీ డిపాజిట్లపై 9.5శాతం, ఫిక్స్ డ్ డిపాజిట్ లపై 13శాతం వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు. చిరు వ్యాపారస్తులకు సైతం రుణాలు అందించి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్, లోన్స్ మేనేజర్ ఎం. మస్తాన్ రెడ్డి, ఆడిటర్ వరద రాజులు పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర -రాయచోటి: స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కడప డివిజన్ ఎజిఎండి రమణయ్య ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషా పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా దేశమంతా జరుపుకుంటామని అన్నారు. బాలల పట్ల ఆయనకు గల ప్రేమకు ఇది చిహ్నంగా గుర్తుచేశారు. నేటి పిల్లలే రేపటి పౌరులని వారి చేతుల్లో దేశ భవిష్యత్తు ఉందన్నారు. బాలలు గులాబీ లాంటి మృదువైన స్వభావం కలిగి ఉంటారని ఎర్రగులాబిని ఆయన అందుకు చిహ్నంగా ఎప్పుడూ తన ఎదపై ఉంచుకుంటారన్నారు. ఈ సందర్భంగా కొందరు పిల్లలు నెహ్రూ వేషధారణలో అలరించారు. అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రాంతీయ సంచాలకులు మహబూబ్ బాషా, ప్రిన్సిపల్ కళాభారతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్, ఇన్చార్జిలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గీతాంజలిలో చిల్డ్రన్స్ డే వేడుకలు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని గీతాంజలి హైస్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే వేడుకలు ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఆట, పాటలతో విద్యార్థులు ఆడిన ఆటలు, పాటలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆకట్టుకునే విధంగా నిర్వహించామని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేయడమే కాకుండా స్వీట్స్ అందజేసినట్లు పాఠశాల ఫౌండర్ శివరామిరెడ్డి తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా 14వ తేదీన శుక్రవారం నాడు ప్రొద్దుటూరు శాఖ గ్రంథాలయం నందు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొట్టమొదటి ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి మండల విద్యాధికారిని శోభారాణి, రిటైర్డ్ హెచ్ఎం గోపీనాథ్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ చాడ మునిశేఖర్ రెడ్డి, నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సోషల్ మీడియా ఉపయోగాలు మరియు యువతపై సోషల్ మీడియా ప్రభావాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి టి.తిరుపతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబం పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం

విశాలాంధ్ర -పీలేరు,: నీకు తిక్క ఉంటే మాకు లెక్క ఉంది అని రాష్ట్ర వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి సుంకర చక్రధర్(చక్రి) అన్నారు. పీలేరు పట్టణంలో వైయస్సార్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిజానిజాలు తెలుసుకోకుండా రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డిపై అసత్య ఆరోప ణలు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వాస్తవాలను కప్పిపుచ్చి పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమణలకు పాల్పడిందని నిరా ధార ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొ న్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి కుటుంబానికి చెందిన భూములపై విచారణ చేపట్టి నిజాలు తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వర్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మలతొట్టి నరేష్, నియోజకవర్గ అధ్యక్షులు లోకనాథం, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు కాలనీ చిన్న, ధనుంజయ రెడ్డి, రెడ్డి తేజ పాల్గొన్నారు

చిన్నారుల చిరునవ్వుల్లో భారత భవిష్యత్తు

విశాలాంధ్ర-ఖాజీపేట: ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, గ్రూప్ -1 అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ మరియు డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ నివాళి అర్పించారు. తదుపరి ప్రిన్సిపల్ శ్వేతా బాలల దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగించి, పిల్లలు దేశ భవిష్యత్తు అని, వారు క్రమశిక్షణ, నిజాయితీ, కృషి వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు. కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతిశ్రీకాంత్, బీరం శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ఖాజీపేట: మండల కేంద్రంలోని కే బుడ్డాయపల్లి సమీపంలో గల ఏపీ మోడల్ స్కూల్ నందు ఖాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ ఆధ్వర్యంలో శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం బాలల దినోత్సవం పురస్కరించుకొని ఖాజీపేట మోడల్ స్కూల్ నందు ఖాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు కోర్టు జడ్జి కాజా మొయినుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అవేర్నెస్ ప్రోగ్రామ్ లో పాఠశాల విద్యార్థులకు మహిళల పైన జరిగే నేరాలు, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, శక్తి యాప్ ఎలా ఉపయోగించాలి అని పిల్లలకు అవగాహన కల్పించారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో 9, 10 వార్డులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వార్డులలో సిపిఐ బృందం నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు, ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర పట్టణ కార్యదర్శి చుక్క జగన్ బాబు, లు పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు రాయచోటి మున్సిపాలిటీ గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గా అప్డేట్ అయినప్పటికీ అందుకు తగ్గట్టుగా అభివృద్ధిలో కనపడలేదని ఇందుకు నిదర్శనం 9, 10 వార్డులలో ఎక్కడ చూసినా డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధి దీపాలు అంగన్వాడి కేంద్రం మొదలైన కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉందన్నారు, గత ప్రభుత్వంలో మూడు వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పారు తప్ప ఆచరణలో ఎక్కడ అభివృద్ధి కనపడలేదన్నారు. కూటమి ప్రభుత్వం కూడా అభివృద్ధి వైపున ప్రణాళికల రూపొందించకపోవడం బాధాకరం అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వరదలలో జనాలు చనిపోతే రాయచోటి మున్సిపాలిటీలో, మాత్రం మురికి కాలువలలో పడి ప్రజలు ప్రాణాలు పోవడం చూస్తే ప్రజల పట్ల పాలకులకు ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు ఇప్పటికైనా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు మున్సిపాలిటీ పాలకపక్షం స్థానిక ప్రజా ప్రతినిధులు , కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీకి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-చిట్వేలు: ఈ సందర్భంగా శ్రీ సాయి వికాస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య గురువారం, ఎంపికైన విద్యార్థులను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. 1.వై.అనుజ్ (9వ తరగతి), 2. పి.సుదీప (9వ తరగతి), 3. కె.ధావనేశ్వర్ రెడ్డి (7 తరగతి4. కె. గీతేశ్వర్ రెడ్డి (6 తరగతి) ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య నాయుడు, మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉత్సాహం చూపుతూ రాష్ట్రస్థాయిలో పోటీలకు ఎంపిక కావడం మా పాఠశాల కే గర్వకారణం అన్నారు. ప్రతి ఒక్కరికి పాఠశాల తరఫున ఉపాధ్యాయ బృందం తరపున అభినందనలు తెలియజేస్తున్నామని సందర్భంగా ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-సిద్ధవటం: విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన దిశగా పాఠశాలకు హాజరు కావాలని అలసత్యం చేస్తే కఠినమైన చర్యలు చెప్పవని మండల విద్యాశాఖ అధికారి నాగరత్న(ఎఫ్ఎసి) హెచ్చరించారు. సిద్ధవటం మండలంలోని సాయి నగర్ గ్రామంలో శుక్రవారం సాయి నగర్‌ఓరియంట్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీలు చేపట్టి పలు రికార్డులు విద్యార్థుల హాజరుపట్టిక తనిఖీలు చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ నాగరత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, మరియు ఎయిటేడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం ఉంటే కఠినమైన చర్యలు తప్పని ప్రతి ఉపాధ్యాయులు సమయపాలన దిశగా తమ విధులకు హాజరుకావాలని విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కొరకై ఉపాధ్యాయులు అంకితభావంతో చదువు నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాఘవయ్య పాల్గొన్నారు.

మధుమేహ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: ప్రపంచ మధుమేహ వ్యాధి దిన సందర్భంగా అన్నమయ్య జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులకు కార్యాలయ సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచంలో 160 దేశాలలో 100 కోట్ల మంది ప్రజలు ఈ వ్యాధిగా ఈ వ్యాధికి గురవుతున్నారు. మధుమేహం అనే దీర్ఘకాలిక వ్యాధిని అశ్రద్ధ చేస్తే గుండెపై ప్రభావము, కంటి చూపు మందగించడం, కిడ్నీలు పనిచేయకపోవడం, శరీరం నందలి గాయములు నయం కాకపోవడం, నరముల బలహీనత, కాళ్లు తొలగించడం, పక్షపాతం వంటివి సంభవిస్తాయి ఒకసారి మధుమేహం వస్తే నిర్మూలనకు సాధ్యం కాదు. ఈ వ్యాధికి కారణం వంశపారంపర్యంగాను, మితిమీరిన ఆహారం తీసుకొనుట ద్వారానో, ఊబకాయం వలన, శరీరంలో సరైనటువంటి మోతాదులో ఇన్సులిన్ అనే హార్మోను ఉత్పత్తి చేయలేకపోవుట వలన, శరీరానికి సరైన వ్యాయామం లేకపోవుట మరియు గర్భధారణ సమయంలో మధుమేహం వంటివి వస్తాయి. మధుమేహం యొక్క లక్షణాలు సాధారణంగా అధిక దాహం, తరచుగా మూత్ర విసర్జన, తీవ్రమైన అలసట మొదలు లక్షణాలు ఉన్నాయెడల రక్తపరీక్షలు చేసి నిర్ధారించుకొని, సమతుల్య ఆహారం, బరువును అదుపులో ఉంచుకొనుట, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటవలన, సరైన జీవనశైలి కలిగినటువంటి ఈ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు ఈ కార్యక్రమం నందు డాక్టర్ రాధిక అడిషనల డీఎంహెచ్వో, రవికుమార్ పారామెడికల్ ఆఫీసర్, డెమో దేవ శిరోమణి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం అయినది. ఈ కార్యక్రమం అన్నమయ్య జిల్లా అంతట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించబడుతుంది.

అర్జున్ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కడప: వరల్డ్ డయాబెటిక్ డే ను పురస్కరించుకొని నగరంలోని వారు హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు తో పాటు ఆర్.బి. ఎస్., బిపి తదితర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అర్జున్ హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ అర్జున్ కుమార్ వారు రోగులను ఉచితంగా పరీక్షించి తగు వైద్య సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ మాట్లాడుతూ వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా డయాబెటిక్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అర్జున్ హాస్పిటల్ తో పాటు కడప నగరంలోని ఎస్బిఐ కాలనీ, ఎల్ఐసి కార్యాలయం, బిల్డప్ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరం కొనసాగిందన్నారు. అలాగే మాధవరం, మైదుకూరులోనూ ఉచితంగా ఆర్బీఎస్, బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించమని తెలిపారు. వారందరినీ కూడా డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా ఉచితంగా పరీక్షించామని చెప్పారు. ఏకకాలంలో ఆరు ప్రాంతాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు 960 మంది హాజరయ్యారని వివరించారు. షుగర్ వ్యాధిగ్రస్తులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు షుగర్ వైద్య నిపుణున్ని సంప్రదించి తగు సలహాలు సూచనలు పాటించాలన్నారు. శరీరంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంచుకోవాలని, మందులను క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. అర్జున్ హాస్పిటల్ లో క్రిటికల్ కేర్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్స్,గైనకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, కాస్మోటిక్ గైనకాలజీ వైద్య విభాగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు అర్జున్ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని ఉమ్మడి కడప జిల్లా ప్రజలందరూ లభించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జున్ హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

వైవియూలో భవన నిర్మాణాలకు భూమి పూజ

విశాలాంధ్ర-కడప వైవీయూ: యోగి వేమన విశ్వవిద్యాలయంలో వెయిటింగ్ హాల్ నిర్మాణాలకు ఉపకులపతి ఆచార్య బెల్లం కొండ రాజశేఖర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు విశ్వవిద్యాలయానికి వచ్చిన సమయంలో వారు ఉండటానికి అన్ని వసతులతో కూడిన వెయిటింగ్ హాల్ నిర్మిస్తున్నామన్నారు. ఇవి పురుషులకు స్త్రీలకు వేరువేరుగా ఉంటాయన్నారు. ఈ నిర్మాణాలకు ప్రధానమంత్రి ఉచ్చరత శిక్ష అభియాన్(పీఎం ఉష) నిధులను వెచ్చిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం ఉష కోఆర్డినేటర్ డాక్టర్ టి చంద్రశేఖర్, వై వి యూ పి జి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, ప్రొద్దుటూరు వైవియూ వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయచంద్రారెడ్డి, వైవియూ ఇంజనీర్ నాగేశ్వర్ రెడ్డి, పిఆర్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పి సరిత, వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంచెలంచెలుగా ఎదుగుతున్న దాడిశెట్టి సిద్దూ: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జావారిపల్లి ఉప సర్పంచ్ దాడిశెట్టి సిద్దూ రాజకీయ రంగంలో, వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదిగాలని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కోరారు. శుక్రవారం ఉదయం పగడాలపల్లి పరిధిలో సిద్దార్ధ ప్రాపర్టీస్, కన్సల్టింగ్ రియల్ ఎస్టేట్ అండ్ లీగల్ అడ్వైజ్ ఆఫీసును ప్రారంభించారు. వెంకటరెడ్డి,డివి రమణ, దామర్ల శిద్దయ్య, కరీముల్లా,ఆజాద్ సిద్దూ టీం తదితరులు పాల్గొన్నారు.

వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో టాటా.ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-కడప: ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయన్నారు. టాటా.ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. “వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ

మెగాచార్జర్ లు ఉన్నాయన్నారు. వోల్‌ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, “ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. హైదరాబాద్ తిరుపతి జాతీయ రహదారి లో హైదరాబాద్ మరియు తిరుపతి మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు, తమ వాహనాలను చార్జ్ చేసుకుంటూ విశ్రాంతి తీసుకోవడానికి టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, మైదుకూరు (ఎన్ హెచ్ 40 మార్గంలో), టాటా. ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, మిర్యాలగూడ (ఎన్ హెచ్ 16 మార్గంలో), టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్, తిరుపతి హైదరాబాద్ మరియు తిరుపతిని అనుసంధానించే ప్రధాన హైవేల వెంట ఏర్పాటు చేశామన్నారు. ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ

- పరిష్కారానికి భూపేష్ చొరవ..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: జమ్మలమడుగు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి చదిపిరాళ్ల భూమేష్ రెడ్డి శుక్రవారం స్వగ్రామం దేవగుడి, జమ్మలమడుగు పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్న భూపేష్ వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో సెల్ ఫోన్‌లో మాట్లాడారు. సమస్యలను పరిష్కరించడం ద్వారాప్రజలకు ఊరట కల్పించాలని భూపేష్ అధికారులను కోరారు. భూపేష్‌ను కలిసేందుకు వచ్చిన వారితో ఆయన మమేకమయ్యారు. పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి వారియోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిని సందర్శించిన చదిపిరాళ్ల.. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన భూపేష్ రోగులకు వైద్యం అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామచంద్రయ్య పల్లె, పెద్ద పసుపుల, పొన్నతోట గ్రామాలకు చెందిన పలువురిని భూపేష్ పరామర్శించారు. పేదలకు సకాలంలో వైద్యం అందేలా చూడాలని ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూపరిండెంట్ డాక్టర్ రఫీకును కోరారు.

ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని ఎరువుల షాపులను ఏడీఏ మాజీదాహ్మద్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డీలర్లకు ఆయన పలు సూచనలు జారీ చేశారు. లైసెన్స్‌లు తప్పనిసరిగా షాపుల్లో ప్రదర్శించాలని, గుర్తింపు పొందిన కంపెనీల నుంచే ఎరువులు కొనుగోలు చేసి రైతులకు విక్రయించాలని ఆదేశించారు. బిల్లులు, ఇన్‌వాయిస్‌లు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. అధిక యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని, నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని సూచించారు. రైతులను మోసగించి అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారిణి గౌతమి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

బూత్ లెవెల్ అధికారులకు సూపర్వైజర్లకు శిక్షణ

విశాలాంధ్ర-బద్వేలు: స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, నందు శుక్రవారం శుక్రవారం భారత ప్రభుత్వ ఎన్నికల అధికారి, ఢిల్లీ ప్రత్యేక ముమ్మర సవరణ 2026 విషయముపై బూత్‌స్థాయి అధికారులకు సూపర్వైజర్ లకు శిక్షణను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇవ్వడం జరిగినది . ఈ వీడియో కానారేన్స్ నకు ఎన్నికల నమోదు అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్, బద్వేలు బద్వేలు నియోజకవర్గంలోని తహశీల్దార్లు హాజరుకావడం జరిగినది.

నీటి సమస్యపై అధికారుల పరిశీలన

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కేంద్రంలోని ఉన్న పాతూరులో గత ఆరు నెలల నుండి పైపులైను లేక గ్రామస్తులు అవస్థలు పడుతుం డడంతో ఇటీవల మండల మీటింగ్‌లో కూడా శాసనసభ్యులు దృష్టికి స్పందనలో ఫిర్యాదు చేయడంతో అందులో భాగంగానే మండల అధికారులు ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి, గంప వెంకటసుబ్బయ్యతో కలిసి గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో చర్చించారు. గతంలో పైపులైను ఉండేదని సిమెంట్ రోడ్డు పనులు చేయడంతో పైపులైను పైపులైను పూర్తిగా దెబ్బతిని గ్రామానికి నీళు లేక ఆరు నెలలు అవుతుందని అప్పటినుండి అనేకసార్లు అధికారుల దృష్టికి మైదుకూరు శాసన సభ్యులు దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారం చేస్తామని తెలిపిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో స్పందన ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి త్వరలో ఈ గ్రామానికి నూతనంగా పైపులైను ఏర్పాట్లు నివేదికలను పంపించి త్వరలో పైప్ లైన్ ను ఏర్పాట్లు చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ, యువ నాయకులు, పూజ శివ యాదవ్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ లెవల్ క్రికెట్ పోటీలకు ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌లో భాగంగా 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికల్లో అత్యంత ప్రతిభ కనబరచిన గాలివీడు మండల ఎస్జీటీ ఉపాధ్యాయులు దేరంగుల రామేశ్వర్, మడితం రమణయ్య, సురేష్ కుమార్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని మండల విద్యా శాఖాధికారులు నాగరాజు, శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 నుండి 22 వరకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న స్టేట్ లెవెల్ ఎంపిక పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులకు ఎంఈఓలు అభినందనలు తెలిపారు.

గ్రామ దేవత స్థలాలను కాపాడాలని వినతి

విశాలాంధ్ర-సిద్దవటం: మండలంలోని మాధవరం-1 పంచాయతీ ఎస్‌కేఆర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సర్వేనెంబర్ 1069/2 ఉన్న ప్రభుత్వ స్థలంలో గత 30ఏళ్లుగా గ్రామ దేవతకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ స్థలాలు అన్యాక్రాంతానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాజంపేట తెదేపా ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు మాధవరం-1 గ్రామ ప్రజలు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ అనేక ముంపు గ్రామాల నుండి వలస వచ్చి దాదాపు 30 ఏళ్ల పైబడిందన్నారు.గ్రామ శివారులో ఉన్న సర్వేనెంబర్ 1069/2లో శీతల గంగమ్మ జాతర,శ్రీ మహాలక్ష్మి దేవి పొంగళ్ళు, శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి దసరా పార్వేట ఉత్సవం,తిరుణాల పుట్ట బంగారు కార్యక్రమాలు ప్రతి ఏటా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ దేవతలకు శీతల గంగమ్మ నిమజ్జనం,పార్వేట,పుట్ట బంగారు ఈ కార్యక్రమాలన్నీ ఆ స్థలంలోనే కొన్నేళ్ల నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఈ స్థలాలపై కన్నేసిన స్థానికులు కొందరు కబ్జా చేసేందుకు ఇటీవల యంత్రాలు పెట్టి చదును పనులు చేపట్టారన్నారు.వారిని అడ్డుకొని స్థలాన్ని కాపాడుకున్నామన్నారు. ఇలాంటి కబ్జాలు పునరావృతం కాకుండా తమ స్థలాలను గ్రామదేవతలకు కేటాయించేలా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని చమర్తిని కోరారు. రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యదర్శి అండ్లూరి నాగముని రెడ్డి,అవ్వారు రాజారాం,పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఉక్కడాల శివ,జింకా శ్రీనివాసులు,జొన్నాదుల శ్రీనివాసులు,మాడా రామకృష్ణ, చేపూరి నరసింహులు,బిట్టా రాజేంద్ర పాల్గొన్నారు.

గోపవరం మండల టీడీపీ అధ్యక్షుడిగా సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర-బద్వేలు: గోపవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా రెండవసారి మామిడి సుధాకర్ రెడ్డిని ఎన్నుకొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జ్ రితేష్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ ఎన్నిక పట్ల అందరితో కలిసి ముందుకు తీసుకెళ్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

సహకార, సంఘాల వారోత్సవాలు: సీఈవో

విశాలాంధ్ర-సిద్దవటం: అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా మం డల కేంద్రమైన సిద్ధవటం కో-ఆపరేటివ్ బ్యాంకు నందు వారోత్సవాల కార్య క్రమాలు నిర్వహించారు. సీఈవో సుకుమార్ శుక్రవారం మాట్లాడుతూ 72వ అఖిలభారత సహకార వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 14 నుండి, 20 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామని సహకార సంఘాల, నిర్వహణ, సామర్థ్యం, జవా బు దారి తనం, పాద దర్శక, వంటి కార్యక్రమాలపై రైతులకు తెలిపామని అన్నారు. బ్యాంకు మేనేజర్లు, శైలజ, నవీన్, సొసైటీ పర్సనల్ అధికారి శ్రీధర్, నిత్య పూజ కోన చైర్మన్, జంగిటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ, నరసింహారెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పట్టణంలోని కలెక్టరేట్ వద్ద గల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కడప డివిజన్ ఎ.జి.ఎండి. రమణయ్య ప్రాంతీయ సంచా లకులు పి.మహబూబ్ బాషా పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రాంతీయ సంచాలకులు మహబూబ్ బాషా ప్రిన్సిపల్ కళాభారతి చేతుల మీదుగా బహు మతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్స్ ఇన్చార్జిలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పండిట్ నెహ్రూ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఖాజీపేట: భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఖాజీపేట మండల కేంద్రంలో గల గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలల దినోత్సవం జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి హరికృష్ణ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటారు. విద్యార్థులు, పాఠకులు మల్లారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఈ సాదక్, సుబ్బయ్య, అశ్వర్థ, పద్మ, పుస్తక నిక్షిప్త కేంద్రము నిర్వాహకులు వెంకట రవి, శివశంకర్ పాల్గొన్నారు.

నవభారత నిర్మాణ సారధులు మీరే: సర్పంచ్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నవభారత నిర్మాణ సారధులు మీరే అని వైకోట సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య, ఎంపిటిసి సుబ్రమణ్యం విద్యార్థులకు పిలుపునిచ్చారు. భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 136వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం వైకోట గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎం సుధాకర్ అద్వర్యంలో సర్పంచ్, ఎంపిటిసి ముఖ్య అతిథులుగా హాజరై 58 గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు.నెహ్రు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్, ఎంపిటిసి మాట్లాడుతూ చాచా నెహ్రూ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బొక్కసం చలపతి, వెంకటేష్,లక్ష్మికర్, నాగభూషణం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మతసామరస్యం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలో మతసామరస్యం వెల్లివిరిసేలా పెద్దచెరువు కట్టమీద శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులకు ముస్లిం సోదరులు భిక్ష ఏర్పాటు చేశారు. మిట్టపల్లి గోపికృష? రెడ్డి, అమీన్ వారి సౌజన్యంతో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో అయ్యప్పలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా మతసామరస్యంతో సోదర భావాన్ని పెంపొందిస్తూ పవిత్ర కార్తీక మాసంలో అయ్యప్పస్వామి మాలధారులకు భిక్షను ఏర్పాటు చెయ్యడం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఎంతో కఠోరమైన అయ్యప్ప దీక్ష చేస్తున్న భక్తులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ముఖ్య అతిథి మైనారిటీ యువ నాయకులు నిజాముద్దీన్ అభిప్రాయపడ్డారు.కుల మతాలు వేరైనా మానవత్వంతో సమభావనతో మెలగాలని కోరారు. సమీర్, వినోద్, నాయుడు, అంజాద్ బాషా, హలీమ్, యూనిస్, సలీం, అజీజ్, జైద్ లతీఫ్, యూసుఫ్, జైరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, హోటల్ నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్దే లక్ష్యం: రామచంద్ర రెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని గ్రామాలు వారిగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను థీమ్ పరిశుభ్రత పచ్చదనం కలిగి నప్పుడే గ్రామ పంచాయతీలు స్వమిత్వ గ్రామాల అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశుభ్రంపై ప్లాస్టిక్ వాడడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోగ్యంగా ఉండాలంటే పచ్చదనాన్ని పెంపొందించాలని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే పంచాయతీలో ఎస్‌హెచ్‌జి సంఘాల ఈవోలు వెలుగు సిబ్బందితో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డిప్యూటీ ఎంపీడీవో గంపా వెంకటసుబ్బయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండలాభివృద్ధి అధికారి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను థీమ్5 పరిశుభ్రత గ్రామాల్లో పచ్చదనం పెంపొందించాలని ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండే విధంగా ఉండాలన్నారు. అప్పుడే ఆ గ్రామంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అదేవిధంగా స్థానికంగా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రతి మండలంలో శిక్షణ కార్యక్రమంలో నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం ఓబులేసు, సీసీలు నారాయణ బాలయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షుడు ఈవోలు తదితరులు పాల్గొన్నారు.

టెట్, సిపిఎస్‌ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-కలసపాడు: ఉపాధ్యాయ లోకాన్ని గందరగోళానికి గురి చేస్తూ, లక్షలాదిమంది భవిష్యత్తుకు ప్రమాదకరంగా పరిణమించిన టెట్, సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఎస్టియు అనుబంధ జాతీయ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఏఐఎఫ్ఇటిఓ జాతీయ ప్రధాన కార్యదర్శి సుధాకర్ సావంత్ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర శుక్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా టెట్ పాస్ కావలయునన్న సుప్రీంకోర్టు ఉత్తర్వుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూడడం తగదన్నారు.వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టంలో సవరణలు చేసి 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపునివ్వాలన్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల యందలి ఉపాధ్యాయ సంఘాలు,సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.